చిన్నకథ

అప్రయోజకుడు ★ ★

రచన
శ్రీ అంగర వెంకట సత్యనారాయణరావు

శ్రోతావధానులు, అష్టావధానులు మొదలు బి. ఏ; ఎం. ఏ. లు చదువుకున్నవాళ్ళు, చిత్రలేఖకులు, శిల్పులు, కవులు, విమర్శకులు, అనేక రకాల సంగీతం పాడేవాళ్ళు. కాలేజీలలో పెద్ద పెద్ద చదువులు చదువుకొనే అవకాశాలు దనాభావంనుంచి లేకపోయినా-జాతి, సంఘ, తత్వ, చారిత్రక, కొక్కోక, మత, విమర్శనా గ్రంథాలు చదివి జీర్ణించుకొని, పెద్ద పెద్ద విద్వాంసులిచ్చే సహితం యుక్తిమీద ఎత్తిలు కొట్టించే సామర్థ్యం గలవాళ్ళు, నటులు, కేవలం దేవార్చనాదిని తిరిగేవాళ్ళవరకూ రకరకాల వ్యక్తులుగల సంఘం అది. అంతా సాయంత్రం 6 గంట లయేసరికి- విశ్రాంతి స్థలంలో చేరుతూంటారు.

కొత్తవా డెవడైనా అక్కడికొచ్చి ఒక పది నిమిషాలపా టుండేసరికి. వాడికి మతిపోవడమో, అతి తెలివి రావడమో జరుగుతుంది వాలుగైదు రోజులు అక్కడి విమర్శల రాపిడికి తట్టుకోగలిగితే వాడి ఇండీ రస్తాలో పడుతుంది.

సంఘం అంతటికీ ముఖ్యమైన ఆకర్షణ బాబిగాడు. యింట్లో తండ్రి సంపాదించినది నుష్టుగా మూడు పూటలు తింటూ, దొరికినకాడికల్లా ఫ్రీగా టిఫెన్లుచేస్తూ, సిగరెట్లు కాలుస్తూ నోరు విప్పితే కడుపు చెక్కలయే టట్లు నవ్వుచచ్చే లా అంతర్థంతో, హాస్యంతో, ఆసేవనిగా మాట్లాడుతూ-ఒక్కొక్కప్పుడు సందర్భ శూన్యంగాను, ఒక్కొక్కప్పుడు మంచి పార్టీ యిచ్చే ఎద్దతిలోనూ వాగుతూ బాబిగాడు ముఖానెప్పుడూ మంచి హుషారుగా వుంచేవాడు,

బాబిగాడు చదువు సంగతి చెప్పనక్కర్లేదు. మూడవ పారంవరకూ దండయాత్రలతో తిప్పి, నాలుగోపారంలో కోటా కేసేడు. కాని చంద్రరేఖ విలాపంలోని పద్యాలు సుమారన్నీ కంఠతా వచ్చు. చేవడుప్పుని జీర్ణించుకున్నాడు ఎర్రశృంగారం ఒలికే పద్యాలంటే పడిచస్తాడు. 'శ్రవణానందం', 'మనుచరిత్ర' రససమృద్ధి లేనివంటాడు. పెట్టికుప్పలు కతక పుస్తకాలు చదువుతూంటే కుప్పిగెంతు లేస్తాడు. జగ్గుపిని పూజిస్తాడు.

లోజనంవేళకి మినహాయిస్తే యింటిపట్టున ఎప్పుడూ వుండివగడు. యింటి దగ్గర వున్నా తండ్రి కంటపడ్డా, చదువుకోమనో లేక ఏ పాఠం కోరో తిరికెడాని భయంతో ఎప్పుడూ యింటిపట్ట వుండేవాడు కాడు. అదవా లోజనానికి వెళ్లినా, తండ్రి లేనివేళ చూసుకొని వెళ్ళి తల్లిని ఎందుకో ఒకందుకు నానా తిట్లూ తిడుతూ సిగరెట్లకీ, టిఫిన్‌లకీ తన్ని బిమ్మని వేపుకొని తింటూండేవాడు. ఎంతైనా తల్లి ప్రాణం కాబట్టి కొడుకు ఎంత దనికిమారివవైనప్పటికీ, ధూర్తుడైనప్పటికీ ఏదో సమదాయించి, ఊరడించి, సంతోషపెట్టి కన్నబిడ్డడిని సరియైనమార్గంలో పెట్టడానికి ఎంతో ప్రయత్నించేది—తన ప్రయత్నం వ్యర్థం అని తోచినప్పటికీ!

ఎప్పుడైనా తండ్రి ఎదుటపడితే ఆయన బాబా తిట్లు తిట్టి, ఒక్కొక్కప్పుడు గాడిదలు వున్నాడనైనా లెక్క చెయ్యక కొట్టేవాడు మాళ్ళకర్రతో.

ఏగిరెడ్లకి సొమ్ము యింకో మాదిరిగా వర్ధనాలు కావన్నట్టు, యింటిలో తల్లి పెట్టి శాంతం నందించి, సొమ్ము తస్కరించేవాడు. ఈ సంగతి ఆ తరువాత ఆవిడకి తెలిసినప్పటికీ తోపలే బాధపడి ఏడ్చుకొనేది-కొడుకు పుట్టర్తనకి!

సాయంత్రపు బృందంలో మాత్రం బాబిగాడికి ఒక తమాషా అయిన ముఖ్యస్థానం వుండేది. గడుసువాళ్ళంతా వాడిని విదూషకుడుగా చూసేవారు. అమాయకుల్ని వాడు నానా తడికలూ కట్టి, ఏడిపించేవాడు.



ఇటీవల కృష్ణా బ్రిడ్జికి దక్షిణంగా వున్న సీతానగరం సమీపంలో గూడ్సుబండికి ప్రమాదం సంభవించిన సందర్భంలో తీసిన ఫొటోలు

సమితిలో కేవలం అమాయకుడైన నోవింద్రరావుగారిని ఒక్కొక్కరోజున ఒక్కొక్కప్పుడు అల్లరిపెట్టేవాడు బాబిగాడు. జ్యోతిషం, సాముద్రికం చెబుతానని ఏవో దాంబికాలు కొట్టి, అవివరకే అతనిని గురించి తనకి తెలిసిన కొన్ని విషయాలు నిలవలూ పలవలూ అల్లి చెప్పేసరికి, పెరిబాగుల వాడైన గోవిందరావుగారు బాబిగాడు చెప్పినవి కేవలం ఒక సాముద్రిక శాస్త్రవేత్త చెప్పిన విషయాలుగా భావించేవారు.

ఒక్కొక్కప్పుడు తన చేష్టలవల్ల అందరికీ కొంత అసహ్యం అనిపించేవాడు.

దీపావళిగా దెన్ని కొంప లంటించేవాడో లెక్కలేదు. శివరాత్రికి జాగరం-యిళ్ళమీద రాళ్ళు విసిరి, వీధి లైటు వగలగొట్టి, ఇంకా ఎన్నో అల్లరి పనులు చేసి గడిపేవాడు.

మొదట్లో కొడుకు వ్యవహారం గురించి తనలో తానే బాధపడిన తండ్రి రామారావు స్నేహితులతోనూ, ఆప్తులతోనూ చెప్పేవాడు పూర్వజన్మలో చేసిన దుష్కృతంకొద్దీ ఇటువంటి వాళ్ళు పుడతారనీ, పెద్దవాడైపోయిన తనకి ఏ విధానచూసినా కొడుకు ఆశ కనిపించదనీ-పైగా కేవలం అప్రయోజకుడైపోయిన తన కొడుకు తనకిగానీ, యితరులకిగానీ ఏ విధాన చూసినా ఉపయోగం లేదనీ ఇంకా ఎన్నో అని మనసులో వున్న బాధ వెళ్ళగక్కేవాడు.

ఎన్నున్నా బాబిగాడు మాత్రం నిమ్మకి నీరెత్తినట్టూరుకొని, తన ప్రవర్తన తను మార్చుకొనలేదు.

యింట్లో ఎంతో అవసరాని కప్పేటెటుకొన్న సొమ్ము, మారుతళాంతో పెట్టితీసి దొంగిలించేడన్న కోపంతో ఒకనాడు ఆతండ్రి పీరా వేళం ఎత్తి కొడుకుని చావమోది, ఇంట్లోంచి బైటికి గెంటేడు.

ఆరాత్రి బాబిగాడు యింటికి రాలేదు. మర్నాటి నుంచీ మరిఫికరు లేదు యిదివరకు ఒకటి రెండు దఫాలు యిలాగే జరగడం వల్ల, తల్లి కొడుకు గురించి ఎంత బాధపడుతూన్నా, తండ్రి మళ్ళీ తిరిగి వస్తాడనే ధైర్యంతో రెండు మూడు రోజు లూరుకున్నాడు కాని బిందిగాడి కాడ లేనేలేదు.

కొడుకు ఆచోకీ గురించి తండ్రి ఎన్నో ప్రయత్నాలు చేసేడు. కాని ప్రయోజనం లేకపోయింది. ఎంత అప్రయోజకుడైనా కన్న కడుపు-తల్లి, తండ్రి ఎంతో బాధపడ్డారు దివరికి ఊరుకున్నారు చేసేదేమీ లేక.

బాబిగాడి తల్లి దండ్రులతోపాటు పొరుగింటి పున్నయ్యగా రబ్బాయి సూరి కూడా చాలా విచారించేడు బాబిగాడు పరాధీనుడు ఏంచేతంటే యిద్దరూ చిన్నప్పటి నుంచి ఒక్కటగ్గరే చదువుకున్నారు. తత్వాలు ఎంత విలిన్నం అయినా-స్నేహం మాత్రం ఎంతో సన్నిహితం!!

అప్పటి కప్పుడే సుమారు రెండు మాసాలు కావచ్చింది సూరి. శ్రీరాములుగారింట్లో మకాంవేసి-ఉద్యోగం నిమిత్తం వచ్చి, ఉద్యోగం ఏమీ లేకుండా పైవాళ్ల యింట్లో కాలక్షేపం చేస్తూ ఎంతకాలం అలాకాలం పెళ్లబుద్రడం సూరి చాలా దిగులుపడ్డాడు.

కాని చేసేదేముంది? తప్పదు! తను ఎంతకాలం అయినానరే ఒకళ్ళని అడ్డయించి తిరవలసిందే ఉద్యోగం దొరికేవరకు. అలా ప్రాధేయపడవలసిందే. ఏమిటి యింత కాలం అయినా వొచ్చాను. ఎక్కడా చూసి పెట్టలేకపోయేరు' అని శ్రీరాములుగారిని అడుగుతాడా! సరిసరి ఆప్తమిత్రుడి కొడుకు కాబట్టి, పరీక్షలు ప్యాసయి ప్రయోజకుడు కావలసిన అవకాశాలున్నాయి కాబట్టి, అభిమానంతో తన యింట్లో పెటుకొని, ఏదో తనకి అవకాశం వున్నంతవరకూ ప్రయత్నాలు చేస్తున్నాడుగాని, ఉద్యోగం కొనియియ్యగలడా!

తనైనా ఏ మంత పెద్ద ఉద్యోగంలో లేదు పెద్ద పలుకుబడి వుండడానికి. కేవలం మంచి మీద కొంతవరకూ మాట విలువ గలిగి వున్నారు.

తను చేస్తూన్నకంపెనీలో ఏవిధాన చూసినా సూరికి యిప్పించడానికి అవకాశాలు కనిపించవు. అసలు ప్రయత్నించడానికే ఆశ లేదు కాని సూరిమాత్రం అనుకుంటూండేవాడు. ఈయన తను చేస్తున్న కంపెనీలో ఒక మామిరి ఆఫీసరుగా వున్నాడు కిదా-ఎంచేత ఆపాటి గుమాస్తా గిరీ అయినా ఇప్పించకుండా వూరుకున్నాడూ' అని.

అవును సూరికేం తెలుసు శ్రీరాములుగారి కంపెనీ వ్యవహారం గురించి. నిజంగా వున్న పనితో మునిగిపోయి, తీరకలేక, మంచినీళ్ళు తాగడానికి గాని, అవమం అల్పాచమానం చేసుకోడానికిగాని ఏమీ అవకాశం లేకుండా గుమాస్తాలు చస్తూన్నా కేవలం రిటించి మెంటు పాలసీలో ఏడుస్తున్న ఆ కంపెనీలో ప్రస్తుతం వున్నవాళ్ళకే ఉద్యోగా లుంటాయా పూరుతాయా అన్న పరిస్థితిలో కొత్త వాళ్ళకి-గ్రాడ్యుయేటు కానీ-శంఖుచక్రా లుండినీ-అవకాశం ఎక్కడ!

ఒకనా డెలాగైతేనేం తెగించి సూరి జంకుతూనే శ్రీరాములుగారి నడిగేసేడు.

"మీ ఆఫీసులో నాకేం అవకాశం వుండదా" అని.

శ్రీరాములుగారు ఒక నిట్టూర్పు విడిచి, అన్నాడు 'హయ్యో! నాయనా! ఏం చెప్పేది మా ఆఫీసు పరిస్థితి ప్రపంచంలో ఎక్కడా వుండదు. గుమాస్తాల పని గుమాస్తాలు చేసుకోలేక చస్తూంటే అడబా తడబా గుమాస్తాలు, బంట్రోతుల పని చేయవలసిన దుర్గతి పడుతూంటుంది పున్న నలుగురు బంట్రోతులలోనూ యిద్దరు ఏజంటుగారింట్లో అహర హాలు తైనాతీ. యింతచేసి చచ్చినా పై అధికార్లు ఆఫీసులో జనం హెచ్చయిపోయేరని ఒకటే గోల. అంచేత ఎవిచేస్తూన్నవాళ్ళంతా పోవడమో, చావడమో జరిగితే అప్పుడు నీలాంటి వాడికి బహుశ అవకాశం వుంటొచ్చు.

శ్రీరాములుగారు చెప్పిన గాడ్సులాంటి సమాధానానికి సూరి ఒక్కక్షణం ఖడగొట్టి పోయినట్టయి-'సరేలెండి!' అన్నాడు నిస్సహాయతో.

"అయినా అబ్బాయీ! అలా అధైర్యపడతూ! ప్రయత్నిద్దాం. యింతకీ నోట్లో ముక్కలేని వాడివి కావు-అప్రయోజకుడివి కావు-ఓపికి బట్టాలి-అనగానే దొరుకుతాయా ఉద్యోగాలు? యింతకీ నువ్వు వరాయి స్థలంలో లేవు. నీ కెంతమాత్రం మొగమాటం అక్కరలేదు. నా పిల్లలొకటీ నువ్వొకటీనా!" అని నిండు మనసుతో శ్రీరాములుగారు ధైర్యవచనాలు పలికేసరికి సూరి కొంత తెప్పిరిల్లేడు.

యింతచదువూ చదువుకొని, తల్లిదండ్రులకు తను ఒక ఆశగా తోచి, వారి ఊహాకల్పనలో తనకు ప్రాప్తించిన ప్రయోజకత్వం, తన భావిభాగ్యోదయం కొద్ది సంవత్సరాల పూర్వం వరకూ తను తలచుకొని, భావ సమీరాలలో పరుగులు పెట్టినవాటి ఆశలు ఈనాడు ఏ విధంగా పరిణమిస్తున్నాయో నాటకంలో తెర వెనక తెర తరిగినట్లు తెరుగుతూంటే సూరి తను తనకి గాని, ఒకళ్ళకిగాని ఏ విధంగా పుపయోగిస్తానా అని కుంగిపోయేవాడు.

రాత్రి తెల్లవార్లూ కోటి ఆలోచనలతో కాలిపోయిన తన హృదయం తన వంటికి కునుకు రాకుండా చేసింది. సుమారు రాత్రిఅంతా గడిచిపోయింది అలసిపోయిన తన ఆత్మ కొంత విశ్రాంతి కోరింది-కునుకు పట్టింది!

నుంచి నిద్రలో వున్నాడు. 'సూరీ! సూరీ! అని రెండు మూడుసార్లు ఎవరో పిలిచినట్టు యింది. లేచి చూసేసరికి శ్రీరాములుగారు.

"రాత్రల్లా నిద్దర లేనట్టుగా వున్నావే! అలా బాధపడితే ఎలా? ఓపిక ఎవరాలి కలి సొచ్చేవరకూ. లే, లే. ఏడయి పోయింది వేగం స్నానంచేసి వెళ్లాలి యింటర్వ్యూకి. నిన్న రాత్రి పాపం ప్రత్యేకం వచ్చి రంగారావుగారు చెప్పేరు. లే-లే" అన్నాడు శ్రీరాములుగారు.

సూరి చటుక్కున లేచి స్నానాదులు ముగించుకొని, డ్రెస్సు వేసుకొని బయలు దేరి వెళ్ళేడు.

శ్రీరాములుగారు చెప్పినట్టు రంగారావుగారి దగ్గిర కెళ్ళగానే ఆయన మేనేజరు దగ్గిరకి తీసికెళ్ళి, ఆయన ఎదురుగా నించోబెట్టి వెళ్ళిపోయేడు. ఆయన సూరిని నించో బెట్టే ఏవో లక్ష ప్రశ్నలు వేసేడు మూడొంతులు నవికి మారినవి. అతను అడిగిన తరహాను బట్టి సూరికి నిరాశ తోచింది.

సూరి స్వతహాగా తెలివైనవాడు. అంచేత దడుపు మాత్రం అయింది. అంతే! కాని ఆపై చురుకుదనం, దబాయింపు లేవు ప్రతుకు తెరువు తెలియదనే చెప్పాలి. పైగా కాలేజీ విడిచిపెట్టేక, పైకిపోయి పెద్ద పెద్ద ఉద్యోగాలు సంపాదించుకొనే సామర్థ్యం లేని కారణాన ఉళ్ళో వున్న జమీందారీలో గుమాస్తాగిరీకి కుదురుకున్నాడు.

బరకాలమీద బైటాయించి, దన్నుపెట్టి ముందువేసుకొని, డి. సి. బి, పాజిలు లెక్కలు రాసుకుంటూ, ఆఫీసర్ల యిళ్ళ వెనకాతల పైట్సు కిట్టలు ఎట్టుకు తిరుగుతూ, పగలనక రాత్రనక చిత్తం చిత్తం అనుకొని రెండేళ్ళు గడిపేసరికి వున్న తెలివితేటలు, మతీ పోయేయి సూరికి. కేవలం మట్టాకింద తయారయేడు- పుష్ చచ్చింది. సడిరోడ్డుమీద నుంచోబెట్టి బొక్కాచిప్పు అని ఎవడైనా దబాయిస్తే, జమీందారీ వుద్యోగంలో చేరేక నేర్చుకున్న 'చిత్తం' అనేది వచినయంగా పలికి పూరుకుంటాడు.

జమీందారీ ఆరిపోయింది-సూరి ఉద్యోగం ఎగిరిపోయింది.

ఈనాడు ఇంటర్వ్యూలో ఎరువుల ఫ్యాక్టరీ మేనేజరు తన నొక చవటకింద కట్టేడు. కాని నిపార్సు కొట్టిపారేయలేక, తన నైజం చూపించకుండా వుండమానేక, ఒక నెల జీతం విడిచి పెట్టినట్టయితే వుద్యోగం ఇప్పిస్తానని సంగతి దొంక తిరుగుడుగా చెప్పేడు. మేనేజరు మాటలలోని బహుసేదమైన రహస్యం సూరి కర్థం కాలేదు.

నిరాశతో తిరిగి ఇవతల కాలుపెట్టేసరికి ఎదురుగావున్న గదిలోంచి బైటికొచ్చి ఒక ఆఫీసరు మెరుపులా పక్కగదిలోకి పోతూ సూరిని ఒకసారి చూసేడు. సూరికూడా ఆయన్ని చూసేడు. ఎక్కడో చూచిన మొహం, పరిచయం వున్నవాడిలా వుంది కాని అంత ఆఫీసరుని తనలా పరిచయం వున్నవాడుగా అనుకోగలడా!

ఇంటికొచ్చి శ్రీరాములుగారితో జరిగిన దంతా చెబుతూ, తను చూసిన ఆ ఫీసరు గురించి కూడా చెప్పి ఆయన ఎవరో తెలుసుకోడానికి కుతూహలపడ్డాడు.

సూరి యింటర్వ్యూ ఫలితం గురించి విచారించి శ్రీరాములుగారు యింకా ఏదో చెప్పబోతూ-ఆ ఆఫీసరు ఎక్కడో పై దేశాలలో యుద్ధంలో పనిచేసి, కొద్ది రోజుల క్రింద టే ఆ ఫ్యాక్టరీలో టెక్నికల్ డైరెక్టరుగా నియమింపబడ్డాడని చెప్పాడు.

అందువల్ల ఆ ఆఫీసరు తనకి పరిచయం వున్న వాడవడానికి ఏ విధాన చూసినా అవకాశం లేదను కున్నాడు సూరి.

మర్నాడు సాయంత్రం ఆరింటికి సూరి పెద్ద వీధిలోంచి వెడుతూంటే వెనకనించి ఒక కారు జోరుగా వచ్చింది. కారు హారన్‌కు అదిరి పోయేడు సూరి. ఒక్కసారి బ్రేకువేసినప్పటికీ సూరికంగారుమీద కొంచెం కారు అతనికి రాసుకుంది. సూరికి చెయ్యి కొంచెం దెబ్బతింది.

కారు నడుపుతున్న సూటుబూటూ పెద్ద మనిషి చటున కిందికి దిగేడు. దెబ్బ తగిలిన చేతిని రెండోచేత్తో పట్టుకొని సూరి ఆయన్ని చూస్తూ నిర్ఘాంతపోయేడు. ఆ యన కూడా సూరిని పరికాయించిచూసి, చిరునవ్వులతో 'కమాన్' అంటూ చెయ్యి పట్టుకొని కారెక్కించేడు.

కారు తగిలించేడు కాబట్టి ఈ అవ్యాజ కృప చూపిస్తున్నా డనుకున్నాడు సూరి.

తిన్నగా పోయి కారు పెక్లస్ హాస్పిటల్ దగ్గిర ఆగింది. హాస్పిటలిలో సూరిచేతికి కట్టుకట్టించి, మళ్లీ కార్లో తీసుకుపోయే డాయన కారు పోయిపోయి పెద్ద బంగళా దగ్గిర ఆగింది. బంగళాలోకి తీసికెళ్ళి ఆ యన సూరిని ఒక డ్రాయింగ్ రూములో సోఫాలో ఆసీనుణ్ణి చేసేడు. ఎదురుగా కుర్చీలో తను కూర్చొని ఏవో కుశల ప్రశ్నలు వేశాడు.

కొన్ని నెలల్లో ఒక కుర్రాడు ఒక ట్రేతో విస్కెట్టు, ఏప్పరగల ప్లేటు, ఒక టీ సెట్టు, తీసుకొచ్చి యిస్తుంటే ముందూ వెనుకా సెటిలీ మీద పెట్టి వెళ్ళిపోయేడు.

ఆ నాడే ఎరువుల ఫ్యాక్టరీలో చూసిన ఆఫీసరే! ఈ మూలంగానైనా తన కేదైనా కొంపగెసి, పి. ఎస్. పి. అప్పయ్యలు పోడిపోవుద్యోగసమయం దొరుకుతుందేమోనని ఆశయాయి.

పడ్డాడు సూరి మనసులోనే. కాని ఏది అడగడానికీ తనకు దైర్యం బాలలేదు- ఆయన అవకాశం కూడా యివ్వలేదు.

సూరి ముందుకు ఒక ప్లేటు తోస్తూ తీసుకో అన్నాడు ఆయన.

ఏమిటా యితనెవడూ! తన నిఘలా మహా తెలిసున్నట్టు ఏకవచన ప్రయోగం చేస్తున్నాడూ అనుకున్నాడు సూరి. కాని మాట్లాడడానికి దైర్యం లేక 'చిత్తం' అన్నాడు సూరి.

'చిత్తం' అనగానే ఆయన ఒక నవ్వు నవ్వి "లకీగా నీకు పెద్ద యాక్సిడెంటు తప్పింది" అంటూ ఏదో మరో విషయం చెప్పి నారంభించేడాయన. అది ఎందుకు చెబుతూన్నాడో దానికి తన కే ఏం సంబంధం వుందో సూరికేం అర్థంకాలేదు. కాని కాదన లేక వింటున్నాడు.

ఆయన ఒక ప్లేటు కాలిచేసి, రెండోది తాను తీసుకొని, మరొకటి సూరిముందుకు తోస్తూ అన్నాడు.

"వెనకటికి ఒక కుర్రాడు—కొంచెం చుక్క అలవాటున్నట్టుండి—కొంచెం విసాలో ఆర్మీ ఆర్మామెంటుడిపో రోడ్డంట పోతున్నాడు. వెనుకనుంచి మేజర్ కార్క్ జీప్‌లో వస్తూ తిరుగుడులో ఆ విసాగాడు అడ్డురావడంనుంచి సడన్‌గా బ్రేకువేసి కారు ఆపేడు. కాని వాలా దగ్గిరఅయిపోవడంనుంచి జీప్ అతన్ని కొంచెం డేస్ చేసింది. కుర్రాడు కింద పడ్డాడు. చేతికి కొంచెం దెబ్బ తగిలింది.

వస్తున మేజర్ జీప్‌లోంచి కిందికి దిగి ఆ కుర్రాణ్ణి ఆమాంతం ఎత్తుకొని, జీప్‌లో వేసి, ఎక్కడనేవున్న మిలిటరీ హాస్పిటల్‌కి తీసికెళ్ళి చేతికి చికిత్స చేయించాడు.

కొంత సేపయేసరికి ఆ అబ్బాయికి తెలివొచ్చింది. కళ్ళు విప్పేసరికి మేజర్ ఎదురుగా నుంచొని-'వాట్ ది హెల్ రాంగ్ విత్ యు!' అన్నాడు. ఇంకా ఏవేవో ప్రశ్నలేసేడు. వాటికి ఆ అబ్బాయి సమాధానాలు చెప్పేడు. ఆ కుర్రాడి వర్సనాలిటీకి, మాట చురుకుదనానికి మేజరు చాలా మెచ్చుకున్నాడు.

మేజర్‌కార్క్ యూనిట్‌లోనే పని చేస్తున్నాడు ఆ అబ్బాయి. కొన్నాళ్ళయేక ఒక రోజున మేజరు నవ్వుతూ ఆ అబ్బాయిని యు. కె. వెళతావా?' అని అడిగేడు-ఓ.కె. అన్నాడు ఆ అబ్బాయి. యు. కె. అంటే ఏమిటో తెలియకపోయినా.

ప్రయాణానికి ముందు స్పెషల్ దుస్తులు కుట్టిస్తున్నప్పుడు యు. కె. అంటే ఎంతదూరం పోవాలో తెలిసింది ఆ అబ్బాయికి. కొంచెం జంకేడు. కాని అతనియందు ఎంతో అభిమానంగల మేజరు ఒక్క కసురు కసిరి ఏవో వాలా అదృష్టవంతుడివి కాబట్టి యింతత్వరలో నీకి ఛాన్సు లభించింది-ఏళ్లకొద్దీ తవస్సు చేస్తున్నవాళ్ళకి దిక్కులేదు. కాబట్టి నీ యిష్టం అన్నాడు విసుగ్గా.

మేజర్ హృదయం తెలిసిన ఆ అబ్బాయి 'సరే' అన్నాడు.

పై దేశాలలో ఒక సంవత్సరం ఆర్మీలో పనిచేశాక ఆ అబ్బాయి ని ఫెర్టిలయిజర్సు ఫ్యాక్టరీని కంట్రోల్ చేస్తున్న ఒక యూనిట్‌లో వేసేడు. అక్కడి ఆఫీసర్లు ఆ అబ్బాయి చాకచక్యాలకు పొంగిపోయి టెక్నికల్ ట్రెయినింగ్ మొదటిజట్టులో వేశారు.

సుమారు నాలుగు సంవత్సరాలు ట్రెయినింగ్ అయేసు. మంచి అనుభవం సంపాదించేసు. యింతలో ఆర్మీ సర్వీసుకు కాలపరిమితి అయిపోయింది. దేశాని కొచ్చేశాడు.

వచ్చీరావడంతోనే అనేకమైన పెద్ద పెద్ద వుద్యోగాలు, కాళ్ళముందు కొచ్చేయి. చివరికి ఒక ఎరువుల ఫాక్టరీలో పెయ్యి రూపాయల మీద 'టెక్నికల్ డైరెక్టర్‌గా చేరేడు' అంటూ ఒక నవ్వు నవ్వేడాయన.

ఏమిటీ! యిది కొంపతీసి స్వీయ చరిత్ర చెబుతున్నాడా! అనుకున్నాడు సూరి మళ్ళీ అందుకున్నాడాయన.

'ఆ నాడు మా నాన్న దావమోది, యింట్లోంచి గెంటేక ఏదో ఆలోచనతో పోయేను-దేశాలు దాటి పోయేను. ఆ నాటి ఆప్రయోజకుణ్ణి ఈ నాడు చూసి సంతోషించేందుకు మా నాన్న లేకపోయేడు సూరీ!' అంటూ ఆయన విచారంతో కొంచెం తలదించేడు

సూరి నిర్ఘాంత పోయేడు-ఏమిటీ బాబిగా:: నువ్వేనా? అంటూ అతని రెండు చేతులూ పట్టుకొని, కళ్ళంట ఆనందబాష్పాలు రాలుస్తూ 'చదువుకున్నాను, నా కేదైనా ఉద్యోగం యిప్పిస్తూ!' అనబోయి గొంతులోంచి మాట రాక ఊరుకున్నాడు.

మంత్రుల అలవెన్సుల చెల్లింపు

కర్నూలు, మే 6—మంత్రులు, అసెంబ్లీ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ల ప్రయాణపుఖర్చులు, రోజువారీ అలవెన్సులు, అనుపతి బిల్లుల చెల్లింపు విషయంలో మదాసు వేతనాల చెల్లింపు, ఆనర్వతల తొలగింపు చట్టం క్రింద జేయబడిన నిబంధనలే ఆంధ్రరాష్ట్రంలో కూడా వర్తిస్తాయని ఆంధ్రప్రభుత్వం ప్రకటించింది.

తిరుపూర్ సంస్థానం రాణి శ్రీమతి ఉమాంతి హిమూవర్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో గెలుపొందింది ఆమెపో పోటీచేసిన కాంగ్రెసు, పి. ఎస్. పి. అభ్యర్థులు పోడిపోవుయ్యగనపోయిం దొరుకుతుందేమోనని ఆశయాయి.

ప్రెస్ చట్టం కింద రిజిస్ట్రేషన్

చట్టం సవరణకు బిల్లు

న్యూఢిల్లీ, మే 6—మొత్తం దేశానికి ప్రెస్ రిజిస్ట్రార్‌ను నియమించడానికి వీలుగా 1867 వ సంవత్సరపు ప్రెస్, పుస్తకాల రిజిస్ట్రేషన్ చట్టాన్ని సవరించడానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించినట్టు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఇండియా ప్రెస్ రిజిస్ట్రార్ ప్రతిపాదించిన ప్రకారం నియమించబడగల ప్రెస్ రిజిస్ట్రార్ లపై అజమాయిషీ చేస్తారు.

ప్రెస్ కమిషన్ సిఫారసులను అనుసరించి యిది జరుగుతున్నది. ప్రెస్, పుస్తకాల చట్టం కింద చెయ్యవలసిన "డిక్లరేషన్" యికముందు ప్రెస్ రిజిస్ట్రార్ సమక్షంలో కాని, ఆయన తరఫున జిల్లాలలో ప్రభుత్వం నియమించగల ఉద్యోగుల సమక్షంలో కాని చెయ్యవలసి వుంటుంది.

అంటే, పింటర్లు, పబ్లిషర్లు చెయ్యగల డిక్లరేషన్‌లను ఆమోదించడానికి కొలిపారిగా ఒక కేంద్రాధికారి నియమించబడతాడన్న మాట.

అన్ని విధాలైన పత్రికల, వార్తా సంస్థల, అడ్వర్టయిజింగ్ సంస్థల తాలూకు వివరాలతో సమగ్రమైన ఒక రిజిస్టరు ప్రెస్ రిజిస్ట్రార్ నిర్వహించాలి. ఇటి వారందరు ఈ చట్టం కింద రిజిస్టర్ చేసికోడం విధాయకమౌతుంది.

దిన పత్రికల పబ్లిషర్లు డిక్లరేషన్ తీసికొన్న 15 రోజులలోగా తమ పత్రికలను ప్రకటించాలని, వార పత్రికల పబ్లిషర్లు డిక్లరేషన్ తీసికొన్న నెల రోజులలోగా వాటిని ప్రకటించాలని, మాసపత్రికల పబ్లిషర్లు మూడు నెలలలోగా ప్రకటించాలని, అలా చెయ్యకపోతే ఆ డిక్లరేషన్ మురిగిపోయినట్టేనని ఈ చట్టానికి ప్రతిపాదించబడ్డ ఒక సవరణ సూచిస్తున్నది.

ధర్మవరం రాణీ సాహెబాచే పాఠశాల భవనం బహూకృతి

హైదరాబాద్, మే 6— కరీంనగర్ జిల్లా భీమవరంలో కీర్తిశేషులు రాజా ధర్మవరం వొక్కాలరావుగారి రాణిసాహెబా పాఠశాల స్థావనకోసం ప్రభుత్వానికి బహూకరించిన భవనానికి హైదరాబాద్ కార్యనిర్వాహక ఉపమంత్రి శ్రీ ఎం. ఎస్. రాజలింగంగారు నేడు ప్రారంభోత్సవం జరుపుతూ రాణిసాహెబారు కృతజ్ఞత తెలిపారు.

జిల్లా కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్ స్కూళ్ళ ఇన్‌స్పెక్టర్ తమ ప్రసంగంలో రాణిసాహెబాకు ధన్యవాదా లర్పించారు.

తరువాత ఉపమంత్రి గ్రామంలోని అన్ని కులాల పెద్దలను కలుసుకొని భవనానికి చేయవలసిన మరమ్మత్తులను గూర్చి మాట్లాడారు. ఇన్ని కులాలవారు సేవాభావం అలవర్చుకొని జాతీయ కార్యక్రమాలను విజయవంతం చేయవలెనని కోరారు: రాణిసాహెబా భవనాన్నేగాక పాఠశాలల పిల్లలు ఆడుకోవడానికి కొంత స్థలం, ఒక రేడియో సెట్టును కూడా బహూకరించారు.

మద్రాసు, మే 6— ట్రిప్లికేన్ నుంచి కెర్లిస్‌కు వెళ్లే 22 వ నెంబరు బస్సు రూట్‌లో నిన్న అదనంగా ఒక లేల్యాండ్ బస్సు వేయబడింది. దీనితో మొత్తం ఇప్పటికి 30 లేల్యాండ్ బస్సులను ట్రాన్స్‌పోర్ట్‌శాఖ నగరంలో వేసింది. ఈ రకం బస్సులు మరొక 20 వచ్చే మాసంలో రాగలవు అప్పటి నుంచి నగరంలో ప్రయాణసౌకర్యాలు కొంత వరకు చక్కబడవచ్చు.

కళారంగంలో పునరుజ్జీవనం

లండన్‌లో చిత్రకళా ప్రదర్శనను ప్రారంభిస్తూ శ్రీమతి విజయలక్ష్మి ప్రశంస

లండన్, మే 4—ఇండియాలో కళా సాంస్కృతిక రంగాలలో పునరుజ్జీవనం ప్రస్ఫుటంగా కానవస్తున్నదని బ్రిటన్‌లోని ఇండియా హైకమిషనర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేటి సాయంకాలం ఇక్కడ నొక్కి వక్కాణించింది.

శ్రీ సరేన్ ఘోష్ అనే భారతీయుని కళాఖండాలను రాయల్ ఇండియా, పాకిస్తాన్, సీలోన్ సొసైటీ వారు ఇంపీరియల్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రదర్శించారు. శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఈ కళా ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరుపుతూ ఇండియా, బ్రిటన్‌ల మధ్య స్నేహ సద్భావ వృద్ధికి ఇటువంటి ప్రదర్శనాలు దోహద మివ్వగలవనే ఆశాభావాన్ని ప్రకటించింది.

ఈ కళా ప్రదర్శనంలో 50 చిత్రపటములు కలవు. హిమగిరి శోభ, డార్జిలింగ్ ప్రకృతి సౌందర్యం కళ్ళకు కట్టినట్లు వివరించిన చిత్రాలు ఈ ప్రదర్శనలో అనేకం కలవు.

బ్రిటిష్‌వారి పరిపాలనకాలంలో మైసూర్, హైదరాబాద్‌లోవున్న సర్ విలియమ్‌బార్టన్ ప్రారంభోత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ స్వాతంత్ర్యోద్యమంతో ఇండియాలో నవజీవనం ఆరంభమైనదని, ఇప్పుడిప్పుడే వికసిస్తున్న భారతకళాపుష్ప సౌరభాన్ని ప్రపంచం ఆస్వాదించగలదని నొక్కి చెప్పాడు.

మౌంట్‌బాటన్ సతి, లార్డ్ ఇంచ్‌కేప్, రాయల్ ఇండియా, పాకిస్తాన్, సీలోన్‌సొసైటీ అధ్యక్షుడు పంపిన సందేశాలు సభలో చదువబడినవి.

మిత్రరాజ్య సమితి ప్రణాళిక

దక్షిణాఫ్రికా మంత్రి విమర్శ

కేప్‌టౌన్, మే 5— ఒక దేశపు ఆంతరంగిక వ్యవహారాలలో ఇతరులు జోక్యం కలుగజేసుకోరాదనే మిత్రరాజ్యసమితి ప్రణాళిక నిబంధన, మరే నిబంధనవల్లనూ రద్దు కాదనే విషయం గుర్తించి పూర్తిగా వివరించడం అవసరమని దక్షిణాఫ్ర